




సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
ఆదివారం 28 డిసెంబర్ 2025


## ఆగని అక్రమ...
# కలప రవాణా

- చెట్ల నరికివేత
- ఇటుక బట్టీలకు యథేచ్ఛ సరఫరా
- అటవీ, రెవెన్యూ అధికారుల అలసత్వంతో జోరుగా అక్రమ దందా



**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

అడవుల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ పేరుతో ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుంటే, మరోవైపు అక్రమార్కులు మాత్రం ధనార్జనే లక్ష్యంగా చెట్లను నరికి కలపను తరలిస్తూ దర్జాగా దందా సాగిస్తున్నారు. అధికారుల కంట పడకుండా ఈ చీకటి వ్యాపారం పగలురాత్రి తేడా లేకుండా కొనసాగుతోంది.పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు కాగితాలకే పరిమితమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. అటవీ, రెవెన్యూ శాఖ అధికారుల అలసత్వమే అక్రమ కలప రవాణాకు ప్రధాన కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇటుక బట్టీలకు భారీ డిమాండ్ఇటుక బట్టీలు, కట్టె మిషన్లకు కలపకు మంచి డిమాండ్ ఉండటంతో అక్రమార్కులు చెట్లను నరికి తరలిస్తున్నారు. కొంతమంది దళారులు పంట పొలాల్లో అనుమతులు లేకుండానే చెట్లను నరికి, రాత్రి వేళల్లో మండలానికి సమీపంలోని ఇతర గ్రామాల ఇటుక బట్టీలకు తరలిస్తున్నట్లు సమాచారం.ప్రభుత్వం చెట్ల సంరక్షణ కోసం ఖర్చు చేసిన కోట్ల రూపాయలు వృథా అవుతున్నాయనే ఆవేదన

మిగతా 2 లో..

## డ్రైనేజీ లేక మురికినీరు..
# రోడ్ల పక్కన చెత్తకుప్పలు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలంలోని మల్కాపూర్ మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి.మల్కాపూర్చింతల నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా చెత్తకుప్పలు పేరుకుపోయి, గ్రామంలోకి అడుగుపెట్టే ప్రతి ఒక్కరికీ చెత్త కుప్పల దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రణాళికలేని అభివృద్ధి కనిపించని డ్రైనేజీముందస్తు ప్రణాళికలు లేకుండా గృహ నిర్మాణాలు సాగడం వల్లగ్రామంలో డ్రైనేజీ వ్యవస్థనే లేకుండా పోయింది.దీంతో మురికినీరు రోడ్లపైనే నిలిచిపోతూ ప్రజలకు నిత్య సమస్యగా మారింది. దుర్గంధంతో పాటు దోమల బెడదచెత్తతో కలిసిన మురికినీరు దుర్గంధాన్ని వ్యాప్తి చేస్తోంది.దోమల విపరీత పెరుగుదలతోడెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు పెరిగిందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలు పెరిగినా మౌలిక వసతులు కరవుగ్రామ జనాభా పెరిగి కొత్త కాలనీలు ఏర్పడుతున్నా డ్రైనేజీ లేదుచెత్త సేకరణ సక్రమం కాదు రోడ్లు సరిగా లేవుఅని గ్రామస్థులు వాపోతున్నారు. వర్షాకాలంలో రోడ్లపై నడవలేని పరిస్థితివర్షం పడితే రోడ్లు గుంతల మయంగా మారివాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో రాకపోకలే నిలిచిపోతున్నాయి. సమగ్ర ప్రణాళిక కోరుతున్న ప్రజలుగ్రామం ఆదర్శంగా మారాలంటే9 శాస్త్రీయ డ్రైనేజీ వ్యవస్థ9 ప్రతిరోజూ చెత్త సేకరణ9 సిబ్బంది పెంపు9 నాణ్యమైన రోడ్ల నిర్మాణంతక్షణమే అమలు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## రోడ్డు ప్రమాదాల నివారణకు
# చర్యలు చేపట్టాలి

- తెలంగాణ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలం ఇలంబర్తి



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి సూచించారు.శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జిల్లా ఎస్పి శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారుఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల జీవితాలను కాపాడటానికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు.అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనాల మెయింటెనెన్స్ లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాల గా గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి లోపాల

మిగతా 2 లో..

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

.తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.శనివారం పాపన్నపేట మండలంలోని

మిగతా 2 లో..

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి.

10 లో..

# ఆగని అక్రమం...

# కలప రవాణా



(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తమవుతోంది.'ఒక్క చెట్టుకు అనుమతి' వంద చెట్లు నరికివేత!రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాతాన్ని పెంచే లక్ష్యంతో లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలు నాటే కార్యక్రమాలు చేపడుతోంది. అయితే నాటిన ప్రతి ఏడు మొక్కల్లో కనీసం 50 శాతం కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా 40 శాతం మేరే మొక్కలు నాటుతుండగా, అందులోనూ 30 శాతం వరకు చెట్లను నరికేస్తున్నారని విమర్శలు ఉన్నాయి.సంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద ఎత్తున కలప తరలింపులు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. కొందరు ఒక్క చెట్టుకు మాత్రమే అనుమతి తీసుకుని, అదే పర్మిట్‌తో ఎక్కువ సంఖ్యలో చెట్లను నరికేస్తున్నారని సమాచారం. ప్రశ్నిస్తే అధికారుల అనుమతులున్నాయంటూ సమాధానం ఇస్తున్నారని ప్రచారం సాగుతోంది.నామమాత్రపు జరిమానాలుఅక్రమ కలపతో పట్టుబడిన ట్రాక్టర్లకు కేవలం రూ.500 జరిమానా విధించి, మరుసటి రోజే వదిలేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండల పరిధిలో రోజుకు ఐదు నుంచి పది ట్రాక్టర్ల వరకు పగలు, రాత్రి సమయంలో అక్రమంగా కలప తరలుతున్నట్లు సమాచారం.వాల్టా చట్టానికి తూట్లువాల్టా చట్టం ప్రకారం కలప, ఇసుక తరలింపుపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉన్నా, మండల స్థాయిలో ఎవరూ పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి.పట్టా భూముల్లో చెట్ల నరికివేతకు ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ, నిబంధనలను పక్కనపెట్టి అక్రమంగా చెట్లు నరికేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అక్రమ కలప దందాలో కొంతమంది అధికారులుదళారులు చేతులు కలిపారని ప్రచారం సాగుతుండటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తో

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి..)



సమస్యలు లేకుండా చూడాలన్నారు.బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు.హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ డ్రైవింగ్ నిషేధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు.పాఠశాలలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా వర్క్‌షాప్‌లు, సీపీఆర్ శిక్షణ ఇవ్వాలన్నారు.రోడ్లపై తనిఖీలు, స్పీడ్ గన్‌లు, ఆక్రమణల తొలగింపు చేపట్టాలనీ రోడ్డు భద్రత మాసంలో ర్యాలీలు, పోటీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు.ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నెమ్మదిగా నడిపాలన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పకడ్బందీగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహదారి, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగాదర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వనదుర్గా మాత కు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూలమాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారుఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు.ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్....ఆలయ ఈవో.. అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.







# గజ్వేల్ న్యూరో హాస్పిటల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ

గజ్వేల్, మేజర్ న్యూస్

:సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ భాను ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను గజ్వేల్ న్యూరో హాస్పిటల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో సేవలను అందిస్తున్న గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని అన్నారు. న్యూరో హాస్పిటల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ లో న్యూరోకు సంబంధించిన అన్ని అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నావని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది యాదగిరి, కరుణాకర్, నవీన్, శ్రీకాంత్, మధు, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.ంది.



# మద్యం సేవించి వాహనాలు నడిపిన 14 మందికి జరిమానా

## – గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్

**గజ్వేల్, మేజర్ న్యూస్ :**
గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, ఎస్ఐ నిరేష్, సిబ్బందితో వాహనాలు తనిఖీ చేయగా 14 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం గజ్వేల్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సీ. మనివీర్ ముందు హాజరుపరచగా విచారణ చేసి (14) మందికి రూ 1,40 వేలు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి, ఎస్ఐ నిరేష్ మాట్లాడుతూ...రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం, రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్లో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# గజ్వేల్ న్యూరో హాస్పిటల్ లో క్యాలెండర్ ఆవిష్కరణ



**గజ్వేల్, మేజర్ న్యూస్**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ న్యూరాలజిస్ట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ భాను ఆధ్వర్యంలో నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను గజ్వేల్ న్యూరో హాస్పిటల్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... ముందుగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, గజ్వేల్ పరిసర ప్రాంత ప్రజలకు అత్యాధునిక సౌకర్యాలతో సేవలను అందిస్తున్న గజ్వేల్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అని అన్నారు. న్యూరో హాస్పిటల్ సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. హాస్పిటల్ లో న్యూరోకు సంబంధించిన అన్ని అత్యాధునిక వైద్య పరికరాలు ఉన్నావని, 24 గంటలు డాక్టర్లు, సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది యాదగిరి, కరుణాకర్, నవీన్, శ్రీకాంత్, మధు, గిరి, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.


IN THE COURT OF MOTOR ACCIDENT CLAIM TRIBUNAL CUM III ADDL DISTRICT JUDGE:: MAHABUBNAGAR

O.P No. 209 of 2020

Between:
G Anjaneyulu
...Petitioner
And
Narsimha Reddy Kotha and others
...Respondent

**NOTICE**

To,
1. Prasad and Company PLWTD Rep by B.H Jagapathi Raju, R/o Sy No: 256/E, Pathoor Road, Pragnapur, Gajwel, Siddipet District
......Respondent No. 2

Take notice that the above O.P filed for compensation under section 166 of M.V.Act, 1988 against you and another and it is posted on 24/02/2026 for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Court on 24/02/2026 at 10.30 AM the petition will be decided ex-party.

"By the order of the Court"
**G KARTHIK** B.Tech.,LL.B,
Advocate,
H.No.7-4-5/2,
Venkateshwara colony,
Mahabubnagar.


# బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు

**కొండపాక మేజర్ న్యూస్...**
. కొండపాక మండల కేంద్రంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులపై పోలీసులు అక్కడ కేసులు పెట్టారని పార్టీ సీనియర్ నాయకులు అనంతుల ప్రశాంత్ అన్నారు ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కోడ్ను ఉల్లంఘించారని కక్షసాధింపు చర్యగా మా నాయకుల పై అక్రమ కేసులు పెట్టారని అన్నారు కేసులో భాగంగా శనివారం కుకునూరుపల్లి పోలీస్ సిబ్బంది ప్రశాంత్ ఇంటి వద్దకు వచ్చి ప్రశాంత్ తో పాటు గ్రామంలో సర్పంచ్ గా పోటీ చేసిన అభ్యర్థి అయినబొద్దులతిరుపతి తో పాటు మరో 10మంది బిఆర్ఎస్ నాయకులకు నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు ఇతర పార్టీ నాయకులు అనేక విధాలుగా ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్న వారిపట్ల ఎలాంటి చర్యలు తీసుకోకుండా బి ఆర్ ఎస్ నాయకులు పైన రాత్రి ఉదయంవేళలో డ్రోన్ కెమెరా ద్వారా వీడియోలు తీస్తూ భయభ్రాంతులకు గురి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల ప్రచారంలో మమ్మల్ని అనేక ఇబ్బందులు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు బైండోవర్ లాంటి కేసులు పెట్టి ప్రచారంలో పాల్గొనకుండా అడుగడుగునా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు

# మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు....

**.కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**



.ప్రమాదకరమైన చైనా మాంజాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం పలు కిరణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణదారులతో మాట్లాడుతూ ప్రమాదకరమైన చైనామాంజలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు, మాజాలతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. అమ్మిన వారితోపాటు వినియోగించే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గొర్రెలకు,మేకలకు నట్టల నివారణ మందులు వేసిన పశువైద్యాధికారులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని పింప్పడ్ పల్లి గ్రామంతో పాటు కర్చల్,ఔరంగానగర్ గ్రామాలలోని 1689 గొర్రెలు,మేకలకు శనివారం నాడు నట్టాల నివారణకు డాక్టర్ పిజిఎస్ పాండియన్ ఆధ్వర్యంలో పశువైద్యాధికారులు మందులు వేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో డాక్టర్ పిజిఎస్ పాండియన్ విఎఎస్,ఎంఏ అలీం విఎల్ఓ,సుకేశ్ పాల్ ఎల్ఎస్ఏ,ఎంఏ ఘని ఓఎస్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షునిగా అఖిల్

**మునిపల్లి మేజర్ న్యూస్:**
యువజన కాంగ్రెస్ చిన్నచెల్మెడ గ్రామ అధ్యక్షునిగా గ్రామానికి చెందిన గాడిఖాన అఖిల్ ను నియమించారు. ఈ మేరకు శనివారం నాడు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు ఈ పదవి వచ్చేందుకు సహకరించచిన కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజుతో గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి, సీనియర్ నాయకులు రుద్ర కృష్ణ, రాములు, గ్రామ శాఖ అధ్యక్షుడు కమ్మరి నర్సింలు, మైనార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జావిద్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సదాశివపేట పట్టణ పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ.

## - జనరల్ బాడీ సమావేశం.
## జిల్లా ప్రధాన కార్యదర్శి మునిపల్లి విశ్వనాథం.



**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**
పట్టణ పద్మశాలి సంఘం -1 ముద్రించబడిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ మరియు జనరల్ బాడీ సమావేశం కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేయడమైనదని, కులదైవాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులందరూ హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, సదాశివపేట పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యత్వం నమోదు ఐడి కార్డు గురించి, మున్సిపల్ ఎన్నికల గురించి, శ్రీ మార్కండేయ భవన అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన అధ్యక్షులు గందేమల్లె రాజు హాజరుకానున్నారని తెలిపారు.

### కుస్నూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించిన

# క్రిస్మస్ పండగ వేడుకలు



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని, కుస్నూర్ గ్రామంలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిపించారు. యేసు క్రీస్తు జన్మదినం ను పురస్కరించుకొని కులమతాలకు అతీతంగా అందరూ కలసి నిర్వహించారు. నేడు లోకరక్షకుడు జన్మించారని అందరూ కలసి గ్రామంలో ఊరేగింపుగా ఆటపాటలతో ఎంతో సంతోషంగా జరుపుకున్నారు. ఈయొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ సతీష్ కుమార్,ప్రస్తుతంగా ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ రాజశేఖర్ గౌడ్ గార్లు హాజరైనారు. ఈయొక్క కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈయొక్క క్రిస్టమస్ పండుగ వేడుకలు కులమతాలకు అతీతంగా ఘనంగా సంతోషంగా జరుపుకోవడం చాలామంచిది అన్నారు. అందరికీ క్రిస్టమస్ పండుగ సందర్భంగా క్రిస్టమస్ శుభాకాంక్షలు, తెలిపారు . సైన్స్ %ట% టెక్నాలజీ మరియు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజానరసింహ ఈ చర్చి పూర్తిగా సితిలావస్తకు చేరినందున కొత్తగా చర్చిని కట్టిస్తామని ఎన్నికలో హామీ ఇచ్చినట్లుగా తెలిపారు అన్నారు. అట్టి ఆశయాన్ని త్వరలో మంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి అట్టి పనులు జరిగేవిధంగా చూస్తామన్నారు. ఈయొక్క పండగ ప్రపంచంలోనే పెద్దపండగగా భావించారు. యేసుప్రభు అంటే లోకరక్షకుడుగా, శాంతి, సమాధానం, యేసు క్రీస్తు జన్మదినము ప్రపంచ మానవాళి నిమిత్తమే జన్మించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో అందరూ ప్రయాణించాలని తెలిపారు. ముందుగా మీ తల్లిదండ్రులకు మంచిచేయాలని అదే దైవసన్నిధిలో మొదటి మోక్షమని, అదేవిధంగా మీ మీ పిల్లలకు మంచి బాటలో నేర్పించాలని, మొదటగా వాళ్ళకు దైవం, విద్య, సంస్కారం నేర్పించాల్సిన బాధ్యత మొదటగా మీ మీ తల్లిదండ్రులకు పూర్తిగా ఉంటుందని తెలిపారు. అట్టి అన్నీ సూచనలు నడవడికలు అన్నీ గ్రంధాలు చెబుతున్నాయి అని కొనియాడారు. ఈ క్రమంలో సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్ కుమార్. నాయకులు అవిటి బస్వరాజ్, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## హుల్గేరా గ్రామ నుతన సర్పంచు గోల్ల నర్సింలు కు అభినందించి సన్మానించిన జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రేండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా మండలంలోని హుల్గేరా గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా గోల్ల నర్సింలు గారికి శనివారం నాడు సంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గోల్ల అంజయ్య అభినందించి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా ఎన్నికైనా సందర్భంగా గ్రామంలో ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి పూర్తి సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేద్దామని సూచించారు సర్పంచ్ గోల్ల నర్సింలు మాట్లాడుతూ సేవా దృక్పధం తో ఉంటారని అభిప్రాయపడ్డారు.

## బి జె పి పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో భారీ చేరికలు

**దుబ్బాక మేజర్ న్యూస్...**



నియోజక వర్గంలో శనివారం రోజున బి జె పి పార్టీ నుంచి బి అర్ ఎస్ పార్టీ లోకి బారి చేరికలు చోటు చేసుకున్నాయి. రాయపోల్ మండల పరిధిలోని గొల్లపల్లి ఉదయపూర్ గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ భూపాల్ బీజేపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కనకయ్య వార్డు సభ్యులు సత్తయ్య కనకయ్య రవి నాయకులు కుమార్ మహేష్ కనకయ్య స్వామి నర్సింలు స్వామి తదితరులు హైదరాబాద్‌లో దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో అధికారికంగా బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూప్రజా వ్యతిరేక విధానాలతో బి జె పీ పార్టీ గ్రామ స్థాయిలో విశ్వసనీయత కోల్పోయిందని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని అమలు చేసిన పార్టీ బి ఆర్ ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని రైతులు పేదలు మహిళలు యువతకు అండగా నిలిచిన పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. గ్రామాల అభివృద్ధికి నిధులు సంక్షేమ పథకాలు నిలిచిపోయే పరిస్థితి ప్రస్తుతం నెలకొందని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజలు మరోసారి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బి ఆర్ ఎస్ లో చేరిన నాయకులందరు గ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తారని అందరూ కలిసికట్టుగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన... ప్రదీప్ కుమార్

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

**నగర అభివృద్ధి పనులకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తామని స్పష్టం.... ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడింపు...**



అమీన్ పూర్ జిహెచ్ఎంసి పరిధిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలే ప్రధాన లక్ష్యం అని ఆయన అన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ పై, ప్రత్యేక దృష్టి ఉంటుందని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజల ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం ఉండదని వెల్లడింపు చేశారు. ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుతో సమన్వయంతో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజల సహకారంతోనే నగర అభివృద్ధి సాధ్యమని ఆయన అన్నారు. జిహెచ్ఎంసి సిబ్బంది, డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ కు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను కలిసిన అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్

**పటాన్ చెరు మేజర్ న్యూస్**



జిహెచ్ఎంసి అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన ప్రదీప్ కుమార్ శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని ప్రతి వార్డు అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

## నుతన సర్పంచ్ తమ్మలి రాజు కు అభినందించి సన్మానించిన నాయకులు

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



రేండో విడత నిర్వహించిన ఎన్నికల్లో భాగంగా మండలంలోని ఇటికే పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా తమ్మలి రాజు గారికి శుక్రవారం నాడు మండల నాయకులు అభినందించి శాలువా పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు సర్పంచ్ గా తమ్మలి.రాజు ఎన్నికైనా సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా దృక్పధం తో ఉంటారని అభిప్రాయపడ్డారు. ఈయొక్క కార్యక్రమంలో మహాబత్పూర్ కృష్ణ , నాగయ్య, వెంకట్, హనుమంతు, మరియు తదితరులు పాల్గొన్నారు

రానున్న పదో తరగతి పరీక్షల పై పిల్లల విద్యాభ్యాసంపై..

# తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి..

## తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య...




**దుబ్బాక మేజర్ న్యూస్...**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ వెంకటయ్య హాజరై మాట్లాడుతూ. విద్యార్థుల తల్లిదండ్రులు రానున్న పదవ తరగతి పరీక్షలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు విద్యపై ఏకాగ్రతను పెంచేందుకు కృషి చేసేందుకు ఉపాధ్యాయులది తల్లిదండ్రులది అని కీలక పాత్ర అని సూచించారు. పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు స్టడీ హవర్స్ పరీక్షలకు సిద్ధత పాఠశాలకు హాజరు శాతం పిల్లల పరిరక్షణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి అని కోరారు. విద్యార్థులు ఉదయం అల్పాహారంలో రాగి జావా తాగేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు చైర్మన్ వెంకటయ్య దృష్టికి గ్రామ సర్పంచ్ జన్నారెడ్డి దృష్టికి పలు సమస్యలు తీసుకు రాగా విద్యార్థులకు రాగి జావా తాగేందుకు అందజేస్తానని హామి ఇచ్చారు. పాఠశాలలోని పి ఈ టి ఉపాధ్యుడు. మధ్యన భోజనం సరిగ్గా వండకపోవడం. మూత్రశాలలు. ఇతర సమస్యలు విన్నపించారు. వాటిని ఉద్దేశించి తక్షణంగా పి ఈ టి ఉపాధ్యాయుడిని తల్లిదండ్రుల నిర్ణయంతో పాఠశాలకు పిలిపించి విధి నిర్వహణలో మరల విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన ఉద్యోగం నుంచి వెలివేయబడతావు అని హెచ్చరించి సోమవారం నుండి విధులకు హాజరుకావాలని సూచించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనం వండే వారిని పిలిచి చివరి అవకాశం గా విన్నపించి వంటలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని హెచ్చరించారు. పాఠశాలలోని మూత్రాశయాలు సరి చేయించేందుకు వారం లోపట పనులను ప్రారంభించి సమకూరుస్తామని హామీ ఇచ్చారు. సమీక్ష సమావేశం అనంతరం చైర్మన్ వెంకటయ్య కు అలాగే గ్రామపంచాయతీకి నూతన పాలవర్గం వారికి శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో చైర్మన్ వెంకటయ్య తో పాటు మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య, భూంపల్లి గ్రామ సర్పంచ్ జన్నరెడ్డి, ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డ్ సభ్యులు బక్కి శ్రీకాంత్ కొండల్ పర్స ప్రవీణ్ రంజిత్ బాలరాజు అనిల్ లక్ష్మీ నర్సవ్వ మాధురి తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ బక్కి సత్యవతి మాజీ ఎం పి టి సి ఉల్లెంగళ నవ్య-నరేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

## జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ ) విద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడుతుంది..



### బక్కి వెంకటయ్య తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్.

**దుబ్బాక మేజర్ న్యూస్...**

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దుబ్బాక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులచే జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ ) కార్యక్రమాన్ని శనివారం రోజున ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూవిద్యార్థులలో సామాజిక బాధ్యతను పెంపొందించే స్వచ్ఛంద సమాజ సేవ ద్వారా వారి వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసే ఒక ప్రభుత్వ కార్యక్రమం. దీనిలో విద్యార్థులు గ్రామాలు లేదా మురికి వాడలను దత్తత తీసుకొని అక్కడి అవసరాలకు అనుగుణంగా పరిశుభ్రత విద్య ఆరోగ్య అవగాహన విపత్తు సహాయం వంటి పనులు చేస్తూ సేవ ద్వారా విద్య అనే నినాదంతో దేశ నిర్మాణంలో పాలుపంచుకోవడం గొప్ప గర్వకారణం అని అన్నారు. విద్యార్థులు తాము పనిచేసే సమాజాన్ని దాని సమస్యలను అర్థం చేసుకోవడం సామాజిక పౌర బాధ్యతలను పెంపొందించుకోవడం నాయకత్వ లక్షణాలు ప్రజాస్వామ్య విలువలను పొందడం వంటివి. అలాగే గ్రామంలో ప్లాస్టిక్ వాడకం నిర్మూలనను హానికరమైన వ్యర్థ పదార్థాలు పరిసర ప్రాంతాలలో ఉండడంపై విద్యార్థులు గ్రామంలో అవగాహన కల్పిస్తారని అన్నారు. కార్యక్రమం అనంతరం చైర్మన్ వెంకటయ్య కు సర్పంచ్ ఉపసర్పంచ్ తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ లకు శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. చైర్మన్ వెంకటయ్య తో పాటు మండల విద్యాధికారి దోమకొండ అంజయ్య సర్పంచ్ జన్నారెడ్డి ఉపసర్పంచ్ బాల్శెట్టి అనూష నందం వార్డు సభ్యులు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ సత్యవతి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపిక బృందం విద్యార్థులు గ్రామస్తులు ఇతరులు ఉన్నారు.



## ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు వైకుంఠపురం ముస్తాబు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 30 వ తేదీనజరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాలకు సంగారెడ్డి సమీపంలోని వైకుంఠపురం ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతోంది. ముక్కోటి ఏకాదశి, ద్వాదశి రెండు రోజులు వైకుంఠ ద్వార దర్శనం ఏర్పాటు చేసినట్టు శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆలయ ప్రధాన అర్చకులు వరదాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చిదిద్దారు. సుమారు రెండు లక్షల మంది భక్తులు దర్శనానికి వస్తారని వారికి ఏ ఇబ్బంది కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామని ఆయన అన్నారు. అలాగే జనవరి 11వ తారీఖున సంగారెడ్డి చౌరస్తా నుండి ఆలయం వరకు రథయాత్ర ఉంటుందని జనవరి 13వ తారీకు గోదారంగనాథ స్వామి కళ్యాణం లో సుమారు 1000 జంటలు పాల్గొంటారని ఆలయ అర్చకులు తెలిపారు. 14 అడుగుల ఎత్తులో కొలువైన దివ్యమూర్తి భక్తులకు కొంగుబంగారమై వెలిసిన విరాట్ వెంకటేశ్వర స్వామిని ప్రతి ఒక్కరూ దర్శనం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని కలిసిన పెద్దాపూర్ గ్రామ సర్పంచ్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివాపేట మండలం పెద్దాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ గా విజయం సాధించిన మనీషా - బాలరాజ్ గౌడ్ శనివారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నూతన సర్పంచ్ దంపతులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు . గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని కలిసిన పెద్దాపూర్ గ్రామ సర్పంచ్

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివాపేట మండలం పెద్దాపూర్ గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ గా విజయం సాధించిన మనీషా - బాలరాజ్ గౌడ్ శనివారం సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నూతన సర్పంచ్ దంపతులకు ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటు, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు . గ్రామాల అభివృద్ధికి తన పూర్తి మద్దతు, సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.



# రాహుల్ గాంధీ ని ప్రధాన మంత్రి ని చేయండి...




వైజాగ్ స్టీల్ ప్లాంట్ ని కాపాడుకోండి ఆంధ్రప్రదేశ్ నుండి 20 మంది ఎంపి లను గెలిపించండి... రూ.2.50 లక్షల కోట్ల వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను రక్షించుకొండి విజయవాడ లో మీడియా సమావేశం లో జగ్గారెడ్డి, ఏపి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ అలీ విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అనే నినాదానిది ఒక చరిత్ర విశాఖ స్టీల్ ఆంధ్రుల హక్కు.. దానిని కాపాడుకోవాలి విశాఖ ఉక్కు ఉద్యమం వల్లే వెంకయ్య నాయుడు జాతీయ స్థాయి నేత గా ఎదిగారు 14 వేల కోట్ల తో ఇందిరా గాంధీ ప్రారంభించిన విశాఖ ఉక్కు కర్మాగారం ఇప్పుడు రూ.2.50 లక్షల కోట్ల సంపద కు చేరిందివిలువైన విశాఖ ఉక్కు పై మోడీ కన్నుపడింది.. దురుద్దేశ్యంతో ఎవరికో కట్టబెట్టాలని కుట్రలు చేస్తున్నారువిశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడటం లో మాజీ సీఎం జగన్, ప్రస్తుత సీఎం చంద్ర బాబులు ఇద్దరూ ఫెయిల్ అయ్యారుమోడీ కి సన్నిహితంగా ఉండే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విశాఖ కు వెళ్లి కార్మికులను కలిశారు.. కానీ ఫలితం లేదుఏపి లో ఇంతమంది నాయకులు ఉండి కూడా స్టీల్ ప్లాంట్ ను కాపాడలేరా?జగన్, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పార్టీల ఎంపి లు ఉక్కు కర్మాగారం కోసం పోరాటం చేయాలి.. కర్మాగారాన్ని కాపాడుకోవాలిరెండు రాష్ట్రాల్లో పార్టీ నష్టపోతుందని తెలిసినా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర విభజన చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ... ఇప్పుడు స్టీల్ ప్లాంట్ ను కాపాడి మాట నిలబెట్టుకుంటుంది2029 లో ఏపి నుండి 20 మంది ఎంపి లను గెలిపించండి... రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారు

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిపోతుంది విభజన సమయం లో నేను ఒక్కడినే విభజన చేయకండి అని చెప్పాను

అందుకే ఏపి లో మాట్లాడేందుకు నాకు పూర్తి రైట్స్ ఉన్నాయి నేను విలువలతో కూడిన రాజకీయాలు చేస్తా.. నాకు ఏపి అభివృద్ధి కుడా ముఖ్యం కేసీఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నాడు.. జగన్ కేసీఆర్ ఇంటికి వచ్చి కోడి కూర తిన్నాడు

మా సీఎం రేవంత్ రెడ్డి అంత దిగజారి వ్యవహరించరు రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి.. ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే నా ఆకాంక్ష తెలంగాణ పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది ఒక చరిత్ర ఆనాడు ప్రజల భాగస్వామ్యం తో విశాఖ ఉక్కు కర్మాగారం ఏర్పాటు చేశారు గుంటూరు నుండి విశాఖ వెళ్లి ఆ ఫ్యాక్టరీ కోసం పోరాటాలు చేశారు 1970లో ఇందిర గాందీ విశాఖ స్టీల్‌ప్లాంట్ పై పార్లమెంటు లో ప్రకటించారు ఇచ్చిన మాట ప్రకారం విశాఖస్టీల్ ఫ్లాంట్ ను కాంగ్రెస్ జాతికి అంకితం చేసింది 14 వేలకోట్లు తో ఏర్పాటు చేసిన స్టీల్ ఫ్లాంట్ వల్ల విశాఖపట్నం ఎంతో అభివృద్ధి చెందింది వేలు, లక్షల కుటుంబాలు స్టీల్ ఫ్లాంట్ పై ఆధారపడి జీవనం సాగించారు ఆనాటి ఉద్యమం ద్వారా అనేక మంది నాయకులుగా ఎదిగారు వెంకయ్య నాయుడు కూడా ఉద్యమం ద్వారా జాతీయ స్థాయి నేతగా ఎదిగారు యూ.పి.ఎ ప్రభుత్వం లో నష్టాలను భర్తీ చేస్తూ విశాఖ స్టీల్ ఫ్లాంట్ ను కాపాడుతూ వచ్చారు14 వేలకోట్లతో ప్రారంభించిన స్టీల్ ఫ్లాంట్ విలువ నేడు రెండున్నర లక్షలకోట్ల సంపద కు చేరిందిదీనిపై మోడీ కన్నుపడటంతో ఎవరికో కట్టపెట్టాలనే దురుద్దేశం తో కుట్రలు మొదలయ్యాయిబిజెపి ప్రభుత్వం ఏర్పడే సమయానికి మన రాష్ట్రం విడిపోయిందివిభజన వల్ల ఎపిలో కాంగ్రెస్ ను పూర్తిగా ప్రజలు ఓడించారు విభజన అనంతరం చంద్రబాబు, జగన్ లు సిఎంగా చేశారు ఇప్పుడు మళ్లీ చంద్రబాబు సిఎం అయ్యారు... అయినా విశాఖ స్టీల్ ఫ్లాంట్ ను కాపాడటం లేదుపోలీసులు ఏ ప్రభుత్వం ఉంటే వారికే వత్తాసు పలుకుతున్నారుమోడీ ప్రధానిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రభుత్వ ఆస్తులు కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారురెండు లక్షల కోట్లు విలువ చేసే విశాఖ స్టీల్ ఫ్లాంట్ కూడా కట్టపెట్టేలా కుట్రలు చేస్తున్నారుఈ విషయంలో మాజీ సిఎం జగన్ ఎందుకు మాట్లాడరుమోడీకి దోస్తీ ఉన్న జగన్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపలేదేఢిల్లీలో ప్రధాని మోడీ అయినా.. ఎపిలో పాలకులు మారినా... స్టీల్ ఫ్లాంట్ ను ఆపలేక పోయారుప్రతిపక్షం లో ఉన్న సమయంలో మాత్రం కార్మికులు శిబిరాలకు వెళ్లి మద్దతు తెలిపారుడిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కూడా విశాఖ వెళ్లి కార్మికులు ను కలిశారు.మోడీ కి పవన్ కళ్యాణ్ ఇంకా సన్నిహితంగా మెలిగే వ్యక్తి ఇంతమంది ఉండి కూడా స్టీల్ ఫ్లాంట్ ను కాపాడలేరా ప్రజలను మోసం చేసేందుకి ఎన్నో కుట్రలు చేస్తున్నారు మా సోనియా గాంధీ రాజకీయంగా నష్ట పోతామని తెలిసి కూడా విభజన చేసి మాట నిల పెట్టుకున్నారువిశాఖ స్టీల్ ఫ్లాంట్ ... ఆంధ్రుల హక్కు... దాని ని కాపాడుకోవాలి చంద్రబాబు, జగన్, పవన్ కళ్యాణ్ పార్టీ ల ఎం.పి లు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పై పోరాటం చేసి కాపాడాలి రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే ఈ స్టీల్ ఫ్లాంట్ ప్రైవేటీకరణ ఆగుతుంది హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్... ఇప్పుడు స్టీల్ ఫ్లాంట్ ను కాపాడి మాట నిలబెట్టుకుంటుంది 2029 ఎన్నికలలో కాంగ్రెస్ కు 25 ఎంపి సీట్లు ఇచ్చేలా ప్రజలు ఆలోచన చేయాలని కోరుతున్నాం రాష్ట్ర విభజన వల్ల ఎపికి జరిగిన మేలు ఏంటో త్వరలోనే అన్నీ చెబుతా ఎపిలో 20 మంది కాంగ్రెస్ ఎంపిలను గెలిపించండి.. రాహుల్ గాంధీ ప్రధాని అవుతారు స్టిల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిచిపోతుంది రాష్ట్ర విభజన కు అనుకూలంగా చంద్రబాబు, జగన్ లు లేఖ లు ఇచ్చారు ఆరోజు ఒక్క జగ్గారెడ్డి మాత్రమే విభజన చేయకండి అని చెప్పారు అందుకే నాకే ఇక్కడ మాట్లాడేందుకు పూర్తి రైట్స్ ఉన్నాయి మాట మార్చిన మీ చంద్రబాబు, జగన్ కూడా మాట్లాడే అర్హత లేదు నేను విలువలు తో కూడిన రాజకీయాలు చేస్తా... నాకు ఈ రాష్ట్రం అభివృద్ధి కూడా ముఖ్యం ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలు పై ఉన్నత స్థాయిలో చర్చ జరగాలి నీటి ప్రాజెక్టు లు, కేటాయింపులపై ఇరు రాష్ట్రాల సిఎం లు కూర్చుని మాట్లాడుకుంటారు గతంలో కేసిఆర్ జగన్ ఇంటికి వచ్చి చేపలు తిన్నాడు జగన్ హైదరాబాద్ లోకేసిఆర్ ఇంటికి వచ్చికోడి కూర తిన్నాడు మా సిఎం రేవంత్ రెడ్డి మాత్రం అంత దిగజారి వ్యవహరించరు ప్రభుత్వ పరంగా సిఎం లు, ఆశాఖ మంత్రులు చర్చించాల్సిన అంశాల పై నేను ఏమీ మాట్లాడను గతంలో జగన్, కేసిఆర్ లు వీటి పై ఎప్పుడైనా చర్చ లు చేశారా...మీడియా వాళ్లు వారిని ఎందుకు ప్రశ్నించలేదు రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలి, ఇరు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనేదే నా ఆకాంక్ష అని జగ్గారెడ్డి అన్నారు.

## శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ.....

**మద్దూర్/మేజర్ న్యూస్.....**

మద్దూర్ మండలంలోని సలకాపూర్ గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు శనివారం భూమి పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ గడిపే మౌనిక అనిల్ కుమార్ ఉపసర్పంచ్ వార్డ్ సభ్యులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు, వివిధ యూత్ అసోసియేషన్ ల ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్ద చెరువులో 24 లక్షల చేప పిల్లల విడుదల

**కొండాపూర్ మేజర్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మత్స్యకారుల సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామ పెద్ద చెరువులో 24 లక్షల చేప పిల్లలను విడుదల చేశారు. జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు గున్నల నర్సింలు, మత్స్యశాఖ అధికారుల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.చేప పిల్లల విడుదలతో చెరువుల ఉత్పాదకత పెరిగి గ్రామీణ మత్స్యకారులకు స్థిర ఆదాయం లభిస్తుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ అనిల్, ఉపసర్పంచ్ ప్రవీణ్, గ్రామ మత్స్యకార సంఘం అధ్యక్షులు తెనుగు రమేష్, ఉపాధ్యక్షులు బోయిని శ్రీనివాస్‌తో పాటు మత్స్యకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో వార్డు ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెర్వాపూర్ గ్రామములో జరిగిన పెద్దమ్మ తల్లి వార్షికోత్సవంలో బి అర్ ఎస్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తిభావం కలిగి ఉండాలని బీఅర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మూర్తి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రోజున చేర్వాపూర్ వార్డులోని పెద్దమ్మ ఆలయ పంచమ వార్షికోత్సవ సందర్భంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకుంటూ భక్తిభావంతో ముందుకు సాగాలన్నారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ఏడాది కూడా పుష్కలంగా వర్షాలు కురిసి చేరువులు కుంటలు నిండి రైతులు వార్డు ప్రజలు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం భక్తులతో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాలుగు ఆలయాల కమిటీలకు వేలం పాటలు.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో నాలుగు ఆలయాల కమిటీలకు శనివారం గ్రామస్తులు వేలంపాటలు నిర్వహించారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం తో పాటు దుర్గమ్మ ఆలయం, పోచమ్మ ఆలయం, రామాలయాలకు వేలంపాట ద్వారా ఆలయ కమిటీని నియమించుకున్నారు. ఆలయ అధ్యక్షుని పదవి కోసం సుమారు 20 మంది పోటీ పడగా గ్రామస్తులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో అధ్యక్ష పదవికి 80 వేలు, ఉపాధ్యక్షుడి పదవికి 60 వేలు, ప్రధాన కార్యదర్శి పదవికి 40 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ వేలం ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ నిర్వహణకు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయ కమిటీలకు వేలంపాటలు నిర్వహించడమేమిటని పలువురు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఆలయాలకు సేవ చేసే వారిని ఎన్నుకోవాలి తప్ప ఈ విధంగా వేలం పాటలు నిర్వహించడం ఏమిటని పలువురు గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.

# జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ..



**మద్దూర్/మేజర్ న్యూస్....**
మండలంలోని జాలపల్లి గ్రామంలో పశు వైద్యాధికారి డాక్టర్ సాజిద్ అలీ ఆధ్వర్యంలో శనివారం జీవాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్ హాజరై జీవాలకు నట్టల మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గొర్రెలు మేకలు కాసే కాపర్లు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశు వైద్య శాఖ అధికారులు గ్రామాల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ అవకాశాన్ని గొర్రెల కాపర్లు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరుశరాములు గౌడ్, వార్డు సభ్యులు నరేష్, సత్తయ్య, కురుమ సంఘం యాదవ సంఘం పెద్దమనుషులు పశు వైద్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ రోజు హరే రామనాద సమ్మేళనం

**మార్కుక్ మేజర్ న్యూస్ :**



మండలంలోని పాండురంగ ఆశ్రమంలోస తకోటి హరే రామ నామ జప యజ్ఞంలో నాలుగో రోజు శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు హరే రామ భజనలతో నాద సమ్మేళనాన్ని తలపించారు. చుంచనకోట తిగుల్ల కొండాపూర్ రాజాపేట నరసన్నపేట పాములపర్తి రామ్ శెట్టిపల్లి కొండాపూర్ అంగడికిష్టాపూర్ తదితర గ్రామాల నుంచి భగవత్ సేవా సమాజం శాఖల ప్రతినిధులు హాజరై నామ సాగరంలో ఓలలాడారు. చుంచనకోట భువనేశ్వరి పీఠం నిర్వాహకులు లలితామతి శర్మ తన శ్రావ్యమైన కంఠంతో ఏకధాటిన హార్మోనియం వాయిస్తూ రెండు గంటలపాటు హరే రామ భజన చెబుతూ భక్తులను ఆధ్యాత్మిక ప్రపంచంలోకి తీసుకెళ్లారు. ఆ సమయంలో సాధ మంటప ప్రాంగణమంతా లయబద్ధమైన రామనామ స్మరణలో మార్మోగింది. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు ఆశ్రమంలో నిర్వాహకులు భోజన పలహార తేనెటీ వసతిని అందించారు

# జర్నలిస్టుల అక్రిడేషన్ పై అన్యాయాలు ఆపాలి

## జీఓ 2052 వెంటనే ఉపసంహరించాలి-

## టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

**మర్కుక్ మేజర్ న్యూస్:**




సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట టీయూడబ్ల్యూజేహెచ్ 143 ఆధ్వర్యంలో శనివారం జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. జర్నలిస్టులపై జరుగుతున్న అన్యాయాలను తుంగలో తొక్కడానికి ప్రభుత్వం రెండు కళ్ల ధోరణి అవలంబిస్తోందని గజ్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి మైపాల్ రెడ్డిలు తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టులపై కక్షపూరితంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. జర్నలిస్టుల హక్కులను హరించే విధంగా తీసుకొచ్చిన జీఓ 2052ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో అమలులో ఉన్న పాత జీఓనే పునరుద్ధరించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీఓను వెనక్కి తీసుకుని జర్నలిస్టులకు అక్రిడేషన్‌లో న్యాయం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు గజ్వేల్ అధ్యక్షులు నవీన్, ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బాలరాజు, సిద్దిపేట డివిజన్ అధ్యక్షులు నాగరాజు, గజ్వేల్ కోశాధికారి రమేష్, కార్యదర్శి అరవింద చారి, సభ్యులు నరేష్, కరుణాకర్ కరుణాకర్, సాయి, యాదగిరి, కనకయ్య, ప్రవీణ్, రాజు, సత్యనారాయణ, గణేష్, మురళి, ఖాదర్ పాషా, మల్లేశం, నర్సింలు, సిద్దిపేట జిల్లా మండలాల రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రంలోని ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సింగారం (గూడూరి) మల్లయ్య వయసు (80) అనారోగ్యంతో మృతి. మృతునికి భార్య, కొడుకు ఉన్నారు. కొడుకు రాజు సెంట్రింగ్ కూలి పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ జీవనం గడుపుతున్నారు. విషయం తెలుసుకున్న ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజు కుటుంబాన్ని పరామర్శించి సుమారు రూ 5000 వారి కుటుంబానికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మల్లయ్య మృతి కుటుంబానికి తీరని లోటు అన్నారు. మల్లయ్య కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారికి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ సెంట్రింగ్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు కప్ప చంద్రం, ఉపాధ్యక్షుడు మన్నె నర్సింలు, క్యాషియర్ గడ్డం స్వామి, సూరారం రాజు, పెద్దమాతర కనకయ్య, గూడూరు స్వామి, ఎర్ర భాస్కర్, గూడూరి రాజు, గూడూరి పోశయ్య, గూడూరి బాబు, గూడూరు మహేష్, గూడూరి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# గొల్ల కురుమలకు అండగా ప్రభుత్వం




**కొండపాక మేజర్ న్యూస్.....**
గొల్ల కురుమలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ప్రభుత్వం ఉచిత నట్టల మందులు పంపిణీ చేశారు శనివారం మండల పరిధిలోని వెలికట్ట గ్రామంలో సర్పంచ్ బూరుగుల మానస సురేందర్ మాట్లాడుతూ గొల్ల కురుమల జీవాలకు ప్రభుత్వం అండగా ఉండి వారు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలని ఉచిత నట్టలమందులు వేయడం జరిగిందని వారన్నారు గొల్ల కురువలు ఇట్టి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని జీవాలను ఆరోగ్యంగా పెంచుకోవాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ పెరుగు తిరుపతి పశు వైద్య డాక్టర్ శ్రీనివాస్ వార్డు సభ్యులు పశువైద్య సిబ్బంది గ్రామ గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి సాయం...

**బెజ్జంకి,మేజర్ న్యూస్:**
బెజ్జంకి అనుబంధ గ్రామం ఎల్లంపల్లికి చెందిన కాల్వ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులు బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించి.మృతుని కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.యూత్ సభ్యులు గుబిరె హరిప్రకాష్,అంతటి రాకేష్ బోనగిరి బాబు,దొంతర వేణి మహేష్,సతీష్ మహేందర్,కమలాకర్, రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# నట్టల నివారణ మందు తప్పనిసరి..

**.బెజ్జంకి,మేజర్ న్యూస్:**
గొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు తప్పనిసరిగా తాగించాలని పశు వైద్యాధికారి దినేష్ రెడ్డి అన్నారు.శనివారం మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో సర్పంచ్ ముక్కీస కవిత,రత్నాకర్ రెడ్డితో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,ఉప సర్పంచ్ గంగాధర హరీష్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా ఊరికి బస్సు సౌకర్యం కల్పించండి

**మర్కుక్ మేజర్ న్యూస్:**
మర్కూక్ మండలం గంగాపూర్ గ్రామస్తులు రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గతంలో ఉన్న బస్సు సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ శనివారం హకీంపేట డిపో మేనేజర్ సరితా దేవికి వినతి పత్రం అందజేశారు. 2020 వరకు అందుబాటులో ఉన్న బస్సు నిలిచిపోవడంతో, హైదరాబాద్ వెళ్లాలంటే 10 కి.మీ దూరంలోని గౌరారం వరకు వెళ్లాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గౌరారం నుండి పాములపర్తి, గంగాపూర్ మీదుగా నర్సన్నపేట వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సు సౌకర్యం కల్పించాలని వారు కోరారు. అధికారులు స్పందించి తమ ప్రయాణ కష్టాలు తీర్చాలని గంగాపూర్ గ్రామ ప్రజలు విన్నవించారు.శ్రీనివాస్ యాదవ్, కుశల్ సింగ్, దుర్గం సింగ్, రామచంద్రం, రఘువీర్ సింగ్, ఐలేని, రమేష్, బోనబాయ్, తులజా బాయ్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన నాయిని సందీప్



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

నూతన సంవత్సర క్యాలెండర్ ను బిజెపి జిల్లా అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్ సమక్షంలో ఆవిష్కరించిన గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు నాయిని సందీప్ కుమార్. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 12వ వార్డులో అనేక కార్యక్రమాలు చేస్తూ స్వచ్ఛందంగా తనకు తోచిన చిన్న చిన్న పనులు చేసుకుంటూ ప్రజల అభిమానాన్ని సొంతం చేసుకున్న నా ఇన్ సందీప్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎలక్షన్లలో భారతీయ జనతా పార్టీ అత్యధిక ఓట్లతో మొట్ట మొదటి సీటు గెలిచేది 12వ వార్డులోనే అని ధీమా వ్యక్తం చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరంతరం ప్రజలతో మమేకమై పనిచేస్తున్నామని అన్నారు. సంవత్సరం క్రితం జరిగిన లోకసభ ఎలక్షన్లలో గజ్వేల్ మున్సిపాలిటీలో ఇతర పార్టీలు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన ప్రజలు బిజెపి వైపు ఉండి 550 పైచిలుకు ఓట్ల మెజారిటీని ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, బిజెపి నాయకులు సీనియర్ ఎల్లు రామ్ రెడ్డి, ఉప్పల మధుసూదన్, పేర్ల శ్రీనివాస్, కుడిక్యాల రాములు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరెడ్డి, బిజెపి సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు నత్తి శివకుమార్, టెలికం బోర్డు మెంబర్ కమ్మరి శీను, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు మనోహర్ యాదవ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బోస్, రామచంద్ర చారి, ప్రధాన కార్యదర్శులు నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# వ్రేలాడుతున్న విద్యుత్ వైర్లను సరి చేయండి



**.నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**

నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామ వ్యవసాయ పంట పొలాలలో విద్యుత్ వైర్లు వేలాడుతూ ప్రజలకు అపాయకరంగా ఉన్నందున ఈ విద్యుత్ వైర్లను వెంటనే సరి చేయాలని గ్రామ నూతన సర్పంచ్ నీరుడు తులసమ్మ బిక్షపతి విద్యుత్ అధికారుకు వినతి చేశారు ఈ విద్యుత్ వైర్లు వేలాడడంతో పాటు పూర్తిగా స్తంభాలు శిథిల వస్తకు చేరడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని అయోమయ పరిస్థితుల్లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు గతంలో గ్రామంలో గ్రామంలో విద్యుత్ వైర్లు తెగిపడి ఒక మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి గ్రామంలో పంట పొలాలలో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేసి శిథిలావస్థకు చేరిన స్తంభాలను నూతన స్తంభాలను ఏర్పాటు చేయాలని వారు కోరారు

# పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వకపోతే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కబ్జా చేస్తాం.

## పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేసే వరకు ఉద్యమిస్తాం..ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...

**నర్సాపూర్ సూర్య మేజర్ న్యూస్**



నర్సాపూర్ పట్టణంలోని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తయిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో పేదలకు పంపిణీ చేయడం లేదని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు శనివారం నర్సాపూర్ సమీపంలోని వెల్దుర్తి రోడ్డులో గల డబల్ బెడ్ రూమ్ వద్ద ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం పాదయాత్రగా నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు కు చేరుకొని ధర్నా రాస్తారోకో నిర్వహించి మానవహారం మానవహారం గా ఏర్పడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా ట్రాఫిక్ స్తంభించిపోగా ఎక్కడ వాహనాలు ఎక్కడికిఅక్కడే నిలిచిపోయాయి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేసీఆర్ హయాంలో నిర్మించి పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు పంపిణీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ విఫలమైందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన నర్సాపూర్ లో పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రభుత్వం పంపిణీ చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సాపూర్ పట్టణంలో 500 డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయగా 25 2 ఇండ్లుపూర్తికాగా మరో 248 ఇండ్లు నిర్మాణంలో వివిధ దశలో ఉన్నాయని పేర్కొన్నారు పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయని పక్షంలో లబ్ధిదారులతో కలిసి సంక్రాంతి పండుగ తర్వాత డబల్ బెడ్ రూమ్ ఇండ్ల తాళాలను పగలగొట్టి లబ్ధిదారులతో కలిసి కబ్జా చేస్తామన్నారు అంతేగాక నరసాపూర్ పట్టణంలో అసంపూర్తిగా నిర్మాణాలు జరిగిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డ్ వంటి అభివృద్ధి పనులు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు ఈ ధర్నా రాస్తారో కార్యక్రమంలో ఎటువంటి అల్లర్లు అలజడులు జరగకుండా సీఐ జాన్ రెడ్డి ఎస్ఐ రంజిత్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ నాయకులు సత్యం గౌడ్ నయీముద్దీన్ బాబ్యానాయక్ నాగరాజ్ భోగశేఖర్ పంబాల బిక్షపతి నడిపి లావణ్య రవి సేనాధిపతి కరుణాకర్ నీరుడు బిక్షపతి పిల్లి ఆనంద్ కుమార్ షేక్ హుస్సేన్ మహమ్మద్ రింగుల ప్రసాద్ ఆంజనేయులు గౌడ్ జ్ఞానేశ్వర్ రాకేష్ గౌడ్ సామ్యా నాయక్ మధుకర్ రెడ్డి జితేందర్ రెడ్డి లబ్ధిదారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచులపోరంఅధ్యక్షుడిగా రవితేజ రెడ్డి

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్...**



మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో ఇటీవల నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీచేసి గెలిచిన సర్పంచ్లు శనివారం ఏడుపాయల ప్రాంతంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్లో సమావేశమై సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా బయ్యన్న గారికి రవితేజ రెడ్డినీ ఏకగ్రీవంగా సర్పంచులు ఫోరం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది ఉపాధ్యక్షుడిగా పొతంశెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్. ప్రధాన కార్యదర్శి గా ఆంజనేయులు తుక్కాపూర్ సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ .యువత అధ్యక్షుడు సంతోష్ రావు. డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు రమేష్ కుమార్.ఇంద్రసేనారెడ్డి .నరేందర్ రెడ్డి. సిద్ధిరాములు. ఆరే రవీందర్. మల్లేశం .చంద్రశేఖర్ రెడ్డి .మాజీ ఎంపీపీ మంజుల కాశీనాథ్. ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ .సురేష్ గౌడ్.వివిధ గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# పొతంశెట్టిపల్లి పాఠశాలలో మాక్ పోలింగ్:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**



మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని పొతంశెట్టిపల్లి లో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు మండల విద్యాధికారి ఉమ రాణి ఆధ్వర్యంలో పోలింగ్ నిర్వహించారు ఎన్నికల నిర్వహణలో ఓటింగ్ పద్ధతి పై విద్యార్థులకు అవగాహన ఎలక్షన్ పోటీలను పిల్లలకు స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు అభ్యర్థులుగా అనిల్ కుమార్ దీపక్ సింధు శ్రీజ పోటీలో ఉండి స్కూల్ విద్యార్థులు ఓటింగ్ లో పాల్గొని ఓటు వేసే విధానంలో పాలుపంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన పొతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ ఉప సర్పంచ్ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవరత్నం ఎల్లేశం శ్రీరామ్ పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్ రావు సంగయ్య శ్రీనివాస్ పోచయ్య సునీత సిద్ధి రాములు తులసి విద్యార్థిని విద్యార్థులు మాక్ పోలింగ్ విజయవంతంగా నిర్వహించారు.

# మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులుగా పట్లోళ్ల మధుకర్ రెడ్డి..

**.నర్సాపూర్ సూర్యా మెజర్ న్యూస్**

నర్సాపూర్ మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా అహ్మద్ నగర్ గ్రామ సర్పంచ్ పట్లోళ్ల మధుకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకున్నారు మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులుగా కాజీపేట్ సర్పంచ్ దొంతి యాదగిరి గౌడ్ జనరల్ సెక్రెటరీగా ఎల్లారెడ్డి గూడ తండా సర్పంచ్ నేనావత్ బిక్కు నాయక్ కోశాధికారిగా రాంజ్య తాండ సర్పంచ్ నర్సింగ్ నాయక్ సలహాదారులుగా ఆవంచ సర్పంచ్ రాజంపేట స్రవంతి కరుణాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు ఈ సందర్భంగా మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు మధుకర్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచుల సమస్యలపై పోరాడి సర్పంచులకు అండగా ఉండి న్యాయం జరిగేలా తన వంతు కృషి చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి బాబ్యా నాయక్ చిప్పల్ తూర్తి సర్పంచ్ మస్కూరి సుధాకర్ మాజీ సర్పంచులు నడిపి లావణ్య రవి ఉమ్లా నాయక్ సేనాధిపతి సామ్యా నాయక్ వెంకటేష్ గౌడ్ కరుణాకర్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అంటేనే..! అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



ప్రజాస్వామ్యంలో ప్రజలు తమ ఒటు ద్వారా ఎన్నుకుంటేనే ప్రభుత్వాలు ఏర్పాడుతున్నాయని, ప్రజలను జిమ్మికులతో మోసం చేయడంలో బిఆర్ఎస్ పార్టీ నెం. 1అని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లన్న పాటిల్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి మాట తప్పే అలవాటు లేదు, మడమ తిప్పే అలవాటు లేదు, ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజల సుఖసంతోషాల మేరకు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుతున్నారని ఎద్దేవా చేశారు. అడలేక పాత గజ్జలన్నట్లు, కుంటి సాకులు చేబుతున్నారని మండిపడ్డారు. రైతులకు సబ్సిడీ విత్తనాలు, వ్యవసాయ సాగుకు సబ్సిడీ డ్రీప్, ప్రతి ఇంటికి 200 యూనిట్స్ వరకు విద్యుత్ ఉచితం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణ మాఫీ, రేషన్ కార్డులు ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు అందుతున్నాయని గుర్తు చేశారు. మాజి సీఎం కేసీఆర్ రైతులకు వ్యవసాయం ఎలాంటి ఉపయోగం లేకుండా సబ్సిడీ డ్రీప్ లేకుండ చేశారని, కేవలం ఎకరానికి రూ.5 వేలు రైతు బంధు అంటు రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా..? అని ప్రశ్నించారు. రైతులు పొలంలో వరి పంట వేస్తే ... వద్దు మేము కొనలేం అని అన్నది కేసిఆర్ కాదా..? అని ఒక్క సారి బిఆర్ఎస్ నాయకులు గతం గుర్తు చేసుకోవాలని సూచించారు. ఏమైన సమస్య చెప్పుకోవాలంటే రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో ధర్నా చౌక్ ఎత్తేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా..? అని ప్రశ్నించారు. ఎక్కడ పడితే అక్కడ బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతున్నారని, చరిత్రను తెలుకొని మాట్లాలని పేర్కొన్నారు. కేసిఆర్ 10 సంవత్సరాల పాలనలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా చేసిన ఘనత కూడ బిఆర్ఎస్ పార్టీకే దక్కిందని, ఎన్నికల సమయంలో జిమ్మికులు చేసి మాట్లాడడం, ప్రజలను మోసం చేయడం, మాయ మాటలు చెప్పడం కేసిఆర్ కు బిఆర్ఎస్ నాయకులు అలవాటేనని తెలిపారు. ఏదిఏమైనా కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు ఉన్నారని, ప్రజలు అంత గమణిస్తున్నారని, చరిత్రను ఎవ్వరు తుడుప లేరని, త్వరలోనే ప్రజలు కొత్త చరిత్రను తీరగ రాస్తారని గుర్తు చేశారు. మిగులు బడ్జెట్ తో తెలంగాణ రాష్ట్రాన్ని కేసిఆర్ చేతికి అప్పాజేపితే అప్పుల తెలంగాణ చేశారని గుర్తు చేశారు.

# శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో ఘనంగా అయ్యప్ప స్వామి వారి మండల మహా పడిపూజ



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

శనివారం సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాలయ దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారి మండల మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రాఘవేందర్ పంతులు ఆధ్వర్యంలో రాము స్వామి పూజ నిర్వాహణ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ గురుస్వామి శ్రీశైలం గురు స్వామి గారి పాటలు ఆహుతులను అలరించాయి. పూజా అనంతరం తీర్థప్రసాదాలు అందించి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి గురు స్వాములు మాత స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లక్ష్మి కన్వెన్షన్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**మునిపల్లి మేజర్ న్యూస్ '**

మండలంలోని కంకోల్ గ్రామ శివారులోని లక్ష్మి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కు సంబంధించిన నూతన క్యాలెండర్ ను శనివారం నాడు మండలంలోని పోల్కంపల్లి - ఖమ్మంపల్లి గ్రామ శివారులోని పీఎస్ఆర్ గార్డెన్ లో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మాజీ జడ్పీటీసీ పైతర మీనాక్షి సాయికుమార్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మి కన్వెన్షన్ యజమాని గ్రామ మాజీ ఉప సర్పంచ్ సంగమేశ్వర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మక్త క్యాసారం సర్పంచ్ విఠల్, మండల నాయకులు గడ్డమీది వీరన్న , మొగ్దుంపల్లి గ్రామ అధ్యక్షుడు జంషీద్ , మక్తక్యాసారం గ్రామ ఉపసర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు బంటు మల్లన్న , బుర్ర సురేష్, వీర్ శెట్టి, ప్రవీణ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# అమీన్ పూర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ కు సన్మానం

**జిన్నారం మేజర్ న్యూస్**



:గ్రేటర్ బొల్లారం మున్సిపల్ అధికారుల బృందం శనివారం అమీన్ పూర్ జిహెచ్ఎంసి నూతన డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన ప్రదీప్ కుమార్ ను కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మున్సిపల్ మేనేజర్ మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో కార్యాలయ వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు ఆఫీసర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్లు, రఘురాంరెడ్డి, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నసాగర్ వద్ద ఆటో బోల్తా....

**అందోల్ మేజర్ న్యూస్:**

అన్నాసాగర్ చెరువు కట్టపై ఆటో బోల్తా కొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సంగారెడ్డి జిల్లా లో శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు జోగిపేట ఎస్సై పాండు తెలిపిన ప్రకారం ఈ విధంగా ఉన్నాయి. జమ్మికుంట గ్రామం నుంచి జోగిపేట వైపు వస్తున్న ఆటో కు ఒకసారిగా కోతులు అడ్డుగా వచ్చాయి. దీంతో డ్రైవర్ ఏమి చేయలేక ఆటోను తప్పించబోయాడు. దీంతో చెరువు కట్టపై ఆటో బోల్తా కొట్టి చెరువులో పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న అదే గ్రామానికి చెందిన విజయ రావు (55) వ్యక్తి అక్కడికక్కడే మృతి మృతి చెందారు.స్వల్ప గాయాలతో ఆటో డ్రైవర్ బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు దక్కుతున్నారు.

# శంకర్ కుటుంబాన్నిఆదుకుంటాం,

**వట్టిపల్లి ,సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని ఖాదురలబాద గ్రామానికి చెందిన కులగర శంకర్ ,బైకు మరో బైక్ కు న్యాల్కల్ మండలం హదునూర్ గ్రామ శివారులో 25 -12- 25 నాడు యాక్సిడెంట్ జరిగినది. శంకర్ కు తీవ్ర గాయాలు కాగా! గాంధీ హాస్పిటల్ కు పంపినారు. చికిత్స పొందుతూ శంకర్ చనిపోయినాడు. శనివారం సొంత గ్రామం ఖాదిరబాదులో అంత్యక్రియలు జరిగినాయి. వట్టిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ జోషి రూపాయలు 10000 /- శంకర్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసినారు. భార్య ఇద్దరు పిల్లలను ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని రమేష్ జోషి అన్నారు. శంకర్ కుటుంబ సభ్యులు రమేష్ జోషికి కృతజ్ఞతలు తెలిపినారు.

# ఆర్టీసీ బస్సు బీభత్సంఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొట్టిన బస్సు..

## 22 మందికి గాయాలు

**సంగారెడ్డి (కంది) మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా కంది మండలం పరిధిలోని జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సు ఆగి ఉన్న టిప్పర్‌ను ఢీకొట్టడంతో బస్సులో ప్రయాణిస్తున్న 22 మందికి గాయాలయ్యాయి. బస్సులో మొత్తం సుమారు 60 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం.ప్రమాదానికి డ్రైవర్ అతివేగం, నిర్లక్ష్యమే కారణమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రమాదానికి అరగంట ముందు శివంపేట వద్ద స్కూటీని ఢీకొట్టినప్పటికీ డ్రైవర్ అజాగ్రత్తగా బస్సును నడిపాడని వారు మండిపడ్డారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని అంబులెన్స్‌లలో సమీప ఆసుపత్రులకు తరలించారు. పలువురి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్టీసీ డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# టాటా ఏసీ, బైక్ ఢీకొని ఇరువురికి గాయాలు...

**.మద్దూరు/మేజర్ న్యూస్....**

టాటా ఏసీ (అశోక్ లీలాండ్) బైక్ ఢీకొని ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన మద్దూరు మండల కేంద్రంలో శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఫ్యాషన్ ప్రో బైక్ పై స్థానిక పెట్రోల్ పంపు నుండి మండల కేంద్రానికి వెళ్తుండగా లద్నూర్ నుండి ముస్త్యాల వైపుగా వెళ్తున్న టాటా ఏసీ (అశోక్ లీలాండ్) వాహనం పోలీస్ అమరవీల స్థూపం సమీపంలో ఢీకొట్టగా బైక్ పై వెళ్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ నిర్వాహకులు ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను వైద్య చికిత్సల కోసం అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పొతంశెట్టిపల్లి పాఠశాలలో మాక్ పోలింగ్:

**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**




. మెదక్ జిల్లా కొల్చారం మండలం కేంద్రంలోని పొతంశెట్టిపల్లి లో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో మాక్ పోలింగ్ నిర్వహించారు మండల విద్యాధికారి ఉమ రాణి ఆధ్వర్యంలో పోలింగ్ నిర్వహించారు ఎన్నికల నిర్వహణలో ఓటింగ్ పద్ధతి పై విద్యార్థులకు అవగాహన ఎలక్షన్ పోటీలను పిల్లలకు స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు అభ్యర్థులుగా అనిల్ కుమార్ దీపక్ సింధు శ్రీజ పోటీలో ఉండి స్కూల్ విద్యార్థులు ఓటింగ్ లో పాల్గొని ఓటు వేసే విధానంలో పాలుపంచుకొని ఆనందాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని నూతనంగా ఎన్నికైన పొతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ ఉప సర్పంచ్ దుర్గాప్రసాద్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జీవరత్నం ఎల్లేశం శ్రీరామ్ పాఠశాల ఉపాధ్యాయులు మధుకర్ రావు సంగయ్య శ్రీనివాస్ పోచయ్య సునీత సిద్ధి రాములు తులసి విద్యార్థిని విద్యార్థులు మాక్ పోలింగ్ విజయవంతంగా నిర్వహించారు

# విద్యార్థుల భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

విద్యార్థులు, యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లాలోని లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ డి. వి శ్రీనివాసరావు, మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్ర లేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు.

మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.

మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులాలు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సర్పంచులకు సన్మానించిన నాయకులు



**మునిపల్లి మేజర్ న్యూస్:**

ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన నూతన సర్పంచులకు సన్మాన కార్యక్రమాన్ని మండలంలోని కంకోల్ గ్రామ సమీపంలో గల అభిషేక్ గార్డెన్లో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్ లు పాల్గొని మాట్లాడారు. ప్రజా పాలనలో గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులే ప్రభుత్వానికి బలమని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచులు పడ్డ ఇబ్బందులు ఇక ఉండవని, ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాల అమలులో మీరు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయకుమార్, మక్సుద పటేల్, రాజు రహీం, రుద్ర క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ పునరుద్ధరణకు విరాళాల సేకరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి లోని శ్రీ నవరత్నాలయ దేవస్థానం ఆలయ పునరుద్ధరణకు పూనుకున్నట్టు మణికంఠ ఉత్సవ కమిటీ అధ్యక్షులు సాహితీ రామ గురుస్వామి తెలిపారు. శనివారం దేవాలయంలో జరిగిన అయ్యప్ప స్వామి వారి మండల పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. సంగారెడ్డి లోని గురుస్వాములు మాతస్వాములు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణకు భక్తుల నుంచి విరాళాలు సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు ఆలయ ప్రాంగణం మొత్తం రాతిబండ వేయడం దేవాలయాన్ని మరమ్మత్తులు చేయడం తదితర పనుల నిమిత్తం విరాళాలు సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. సంగారెడ్డి లోని ప్రతి ఒక్కరూ ఈ సేవలో పాలుపంచుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు ప్రకాష్, శ్రీశైలం గౌడ్, విశ్వనాథ్, పరమేశ్వర్ గౌడ్, మాణిక్ రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మాజీ సర్పంచి లక్ష్మారెడ్డి మృతి

**కొండపాక మేజర్ న్యూస్...**



మండలంలోని సిరిసి న గండ్ల గ్రామ మాజీ సర్పంచ్ గూడెం లక్ష్మారెడ్డి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు లక్ష్మారెడ్డి గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై హైదరాబాద్లో ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలలో చురుకుగా పని చేశారని గజ్వేల్ నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అంతే క్రియలకుహాజరై నివాళులర్పించారు ఆయన మృతి వార్త విన్న గ్రామస్తులు కంటతడి పెడుతూ పెద్ద ఎత్తున అంత్యక్రియలో పాల్గొన్నారు